www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 7 అక్టోబర్ 2023
5
వైఎస్ఆర్



రేపు మాజీ సైనికుల సమావేశం

ప్రజాశక్తి -కడప అర్బన్

జిల్లా మాజీ సైనికుల సమావేశం ఈ నెల 8న నిర్వహిస్తున్నట్లు మాజీ సైనిక సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ముఖ్య కార్యదర్శి గోపాల్ రెడ్డి, కోశాధికారి శేషారాం సింగ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నగరంలోని సిఎస్ఐ హైస్కూల్‌లో సమావేశం ప్రారంభమవుతుంది తెలిపారు. ఇందులో సర్వీసు షీట్‌రోల్‌లోని తప్పొప్పులు, కిండర్ రోల్స్, పెన్షన్, జిల్లా సైనిక కార్యాలయం, మిలటరీ హాస్పిటల్, క్యాంటీన్ల సౌలభ్యాలు, వాటి పనితీరుపై చర్చ, సభ్యుల సలహాలు, సూచనలు, వారి ఇబ్బందులపై వినతులు స్వీకరణతోబాటు హౌసింగ్ సొసైటీ సభ్యత్వ రుసుం, రసీదు ఇచ్చే డబ్బు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశానికి అందరూ హాజరై జయప్రదం చేయాలని తెలిపారు.

నీటి పంపిణీలో ఎపికి నష్టం కల్గితే సహించం

- బిజెపి కుట్రలను తిప్పికొడదాం
- వైసిపి చేతగాని తనాన్ని ఎండగడతాం
- 8న జిల్లా వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు
- 9న కలెక్టరేట్ వద్ద ఆందోళన
- రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీ, ప్రజాసంఘాల నేతల హెచ్చరిక


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర

ప్రజాశక్తి - కడప అర్బన్

కృష్ణా నీటి వివాదాలపై ఏర్పాటైన ట్రిబ్యునల్స్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నీటిని పునః పంపిణీ పేరుతో ఏపీ తెలంగాణ, రాష్ట్రాలకే పరిమితం చేస్తూ బాధ్యతలను బ్రిజేష్ కుమార్ ట్రిబనల్‌కు కట్టబెట్టి తద్వారా తెలంగాణలో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న బిజెపి కుట్రలను, అడుగడుగునా రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా స్పందించని వైసిపి చేతకానితనాన్ని ఎండగడతామని వక్తలు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, టిడిపి రాష్ట్ర నాయకులు బి.హరి ప్రసాద్, డాక్టర్ ఓబుల్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డబ్ల్యూ రాము, సిపిఐ ఎంఎల్ రమణయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ డాక్టర్ శ్రీనివాసులు, లోక్సత్తా కృష్ణ, రైతు సంఘం యం. వి సుబ్బారెడ్డి, దస్తగిరి రెడ్డి, శివారెడ్డి మహిళా సమాఖ్య బసిరున్నీస, వ్యవసాయ కార్మిక సంఘం సి సుబ్రహ్మణ్యం, అన్వేష్, మల్లికార్జున, ఏఐటీయూసీ జి వేణుగోపాల్, కేసి బాదుల్లా, సిపిఐ నగర కార్యదర్శి ఎస్. వెంకట శివ, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, డి హెచ్ పి ఎస్ మునయ్య, ఏఐవైఎఫ్ దస్తగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర నది వివాదాల చట్టం 1956 ప్రకారం కృష్ణానది నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ 75శాతం నీటి లభ్యత ఆధారంగా మొత్తం కృష్ణ నీటిలో 2130 టిఎంసిలుగా లెక్క గట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811, మహారాష్ట్రకు 525 , కర్ణాటకకు 734 టిఎంసిలు కేటాయిస్తూ మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు కల్పిస్తూ తీర్పు చెప్పిందన్నారు. మళ్లీ మూడు రాష్ట్రాల విజ్ఞప్తి మేరకు ఏర్పాటైన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇదివరకే బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను యధావిధిగా అమలు చేస్తూనే మిగులు జలాలను కూడా 448 టిఎంసిలుగా లెక్కగట్టి మూడు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పర్యావసానం మిగులు జలాలపై ఆధారపడి నిర్మిస్తున్న గాలేరు నగరి, హంద్రీనివా, వెలుగొండ, తెలుగు గంగ ప్రాజెక్టుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని చెప్పారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసిందన్నారు. ఒకవైపు కేసు విచారణలో ఉండగానే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అడ్డగోలు నిర్ణయాలు చేసి అందలమెక్కాలని చూస్తుందని విమర్శించారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ లబ్ధి కోసం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కృష్ణ నీటి వివాదాలపై రెండు తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేస్తూ మళ్లీ బ్రిజేష్ కుమార్ ట్రిపునల్‌కు కట్టబెడుతూ చేసిన తీర్మానం ఆంధ్రప్రదేశ్‌కు అందులో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 811 టిఎంసిలు కేటాయించగా అందులో విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కు 512, తెలంగాణకు 299 టిఎంసిలు కేటాయించారనాక్నరు. తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేటాయించిన మొత్తం 811టిఎంసిలను పునఃపంపిణీ చేసి నీటిలో సగం వాటా తనకు కావాలంటూ వితండ వాదం చేస్తోంది అన్నారు. మరోవైపు కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు బచావత్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కేటాయింపులు ప్రకారం తాము ముందుగానే వినియోగించుకునేందుకు అవసరమైన ప్రాజెక్టుల ఎత్తు, నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలని వాదిస్తున్నాయి అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు పరిశ్రమ, జాతీయ హోదా కలిగిన పోలవరానికి నిధుల కేటాయింపు వంటి విషయాల్లో అన్యాయం చేస్తోందని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కల్లప్పగించి చోద్యం చూస్తున్నారు అన్నారు. అనుమతి లేని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించిన పల్లెత్తు మాట మాట్లాడడం లేదన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పై ఎన్జీటీ కి ఫిర్యాదు చేసి పనులు ఆపించినా జగన్ లో మార్పు రాకపోవడం విచారకరమని వాపోయారు. రాయలసీమ ప్రయోజనాలను బిజెపికి తాకట్టు పెడుతున్న రాయలసీమ ద్రోహి జగన్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందుకోసం ఈనెల 8న జిల్లావ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, 9న కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తీర్మానం చేశారు. సమావేశంలో భాగ్యలక్ష్మి, మైనుద్దీన్, శంకర్ రెడ్డి, కట్టా యానాదయ్య, బాల చంద్రయ్య, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

మీడియాపై దాడులు హేయం

- న్యూస్ క్లిక్ ఎడిటర్ అరెస్టు ఆందోళనకరం
- నిరసన, ర్యాలీ కార్యక్రమాల్లో జర్నలిస్టు సంఘాల నాయకులు



ర్యాలీ నిర్వహిస్తున్న జర్జలిస్టులు, సంఘాల నాయకులు

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

మీడియాపై దాడులకు పాల్పడడం శోచనీయమని, ఇలాంటి చేష్టల కారణంగా దేశం నియంతృత్వంలోనికి జారుకునే ప్రమాదం ఉందని జర్నలిస్టు సంఘాల నాయకులు రామసుబ్బారెడ్డి, నూర్‌బాషా, శ్రీనాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. ముందుగా రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్టంలో పాత్రికేయ వృత్తి ప్రమాదంలో పడిందన్నారు. ఇటీవల ఢిల్లీలో న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రభీర్ పురకాయస్థ ప్రభుత్వ వ్రభుత్వ వ్యతిరేక వార్తలు రాస్తున్నాడనే ఉద్దేశంతో ఢిల్లీ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తెలిపారు. రాష్టంలోనూ పాత్రికేయులు విమర్శనాత్మక కథనాలు రాసిన వారి పై కేసులు నమోదు చేయించడం పరిపాటిగా మారిందన్నారు. దీంతో పాటు జర్నలిస్టుల సంక్షేమం నిమిత్తం ఇళ్ల స్థలాలు , రైల్వే రాయితీలు, కరోనా మృతులకు పరిహారం అందడంలేదని చెప్పారు. అనంతరం జర్నలిస్టు సంఘం నాయకులు నూర్‌బాషా, శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ దేశంలో మీడియా స్వచ్ఛ,హక్కులు ప్రమాదంలో పడడడంపై ఆందోళన వ్యక్తం చేశారు. న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రబీర్ అరెస్ట్ విషయంలో ప్రమాణాలు పాటించకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందని తెలిపారు. పదేళ్ల కిందట నుంచి దేశంలో పాత్రికేయ వృత్తి ప్రమాదంలో పడిందన్నారు. ప్రపంచంలోని 193 దేశాల్లో దేశం మీడియా స్వేచ్ఛ ర్యాంకుల్లో 44వ స్థానం నుంచి 161వ స్థానానికి పడిపోవడం శోచనీయమన్నారు. ఇటీవల జిల్లాలోని వేంపల్లిలో విలేకరులపై కేసులు నమోదు చేయించడం దారుణమన్నారు. దీనికితోడు జర్నలిస్టుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని చెప్పారు. అక్రిడిటేషన్ కార్డుల దగ్గర నుంచి హెల్త్ స్కీమ్, ఇళ్లస్థలాలు, ఇళ్లు మంజూరు చేయడం లేదన్నారు. తమిళనాడు తరహా రూ.10 వేల గౌరవ పారితోషికం ఇవ్వాలని కోరుతూ ధర్నాలు, ర్యాలీలు నిర్వహించామన్నారు. పలుమార్లు వినతిపత్రాలను ఆందజేశామని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్తూ మీడియా స్వేచ్ఛను కాపాడాలి, న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రబీర్ అక్రమ అరెస్టు తగదనే నినాదాలతో హోరెత్తించారు. అనంతరం డిఆర్వో గంగాధరగౌడ్‌కు వినతిపత్రం ఆందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు నారాయణ, సిద్ధయ్య, బాలకృష్ణ, సుదర్శన, దుర్గాప్రసాద్, రామాంజనేయరెడ్డి, శివరాం, నాగరాజు, ప్రభాకర్‌రెడ్డి, రమేష్ సహా పెద్ద ఎత్తున విలేకరులు, ఫొటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తథ్యం

- సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తాం
- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం
- టిడిపి, వైసిపి ఎపికి ద్రోహం చేశాయి
- పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు


కడప నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - కడప

కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తప్పకుండా వస్తుందని కేంద్ర మాజీ మంత్రి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు పల్లంరాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు దీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కడపలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు ఫ్యాక్టరీకి 6 నెలలో శంకుస్థాపన చేసి సంవత్సరం లోపల పూర్తి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం 'కడప ఉక్కు - ఆంధ్రుల హక్కు' అన్న నినాదంతో ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం కడప నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై నగరంలోని ప్రధాన కూడళ్ళ మీదుగా సాగి 7 రోడ్ల సర్కిల్ వరకు చేరుకుంది. అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో పల్లం రాజు, గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి పాలన, ప్రాంతీయ పార్టీలైన టిడిపి, వైసిపి పాలన వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది అన్నారు. బిజెపి చేతిలో మూడు పార్టీలు కీలుబొమ్మలుగా తయారయ్యాయి అన్నారు. ఈ ఏడాది చివర్లో జరగబోయే రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎన్నికల్లో, వచ్చే సంవత్సరం జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసి రెడ్డి మాట్లాడుతూ కడప ఉక్కు- ఆంధ్రుల హక్కు అని అన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(సెయిల్) ఆధ్వర్యంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కావాల్సిన అన్ని సౌకర్యాలు, హంగులు ఉన్నాయన్నారు. ఎఐసిసి సెక్రటరీ మయప్పన్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కేంద్ర బడ్జెట్లో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో రాగానే మొదటి సంతకం ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా మీదనే పెడతానని రాహుల్ గాంధీ చెప్పారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, నగర అధ్యక్షులు విష్ణు ప్రితమ్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ సాకే శంకర్, నజీర్ అహ్మద్, గుండ్లకుంట శ్రీరాములు, బండి జకరయ్య, ప్రభాకర్ రావు, సత్తార్, చీకటి చార్లెస్, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, వేలూరు శ్రీనివాసరెడ్డి, కోటపాటి లక్ష్మయ్య, చెప్పలి పుల్లయ్య, బండి సుమంత్ కుమార్, శ్యామలాదేవి, ధృవ కుమార్ రెడ్డి,మామిళ్ళ బాబు, సుబ్బారెడ్డి, మధు రెడ్డి,సుబ్రహ్మణ్య శర్మ, నజీరు, మల్లెం భాస్కర్, లావణ్య, సురేష్, ఓబులేసు, గంగాధర్, అబ్దుల్, ప్రసన్న కుమార్, శ్రీహరి, ఫారూఖ్, గౌరీ, జయకృష్ణ, హబీబుల్లా, మహబూబ్ పీర,ఎల్లయ్య, అలీ ఖాన్, రహమతుల్లా ఖాన్,అశోక్ రావు, వంశీ, జీవన్ కుమార్, కదిరి ప్రసాద్, రామ కృష్ణ, ఉతన్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు మహిళా కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రవీంద్రనాథ్

నైపుణ్యాలను వెలికి తీయడమే లక్ష్యం

- ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్

ప్రజాశక్తి - కడప

విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీయడమే సర్టిఫికెట్ కోర్సుల ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పురుషుల కళాశాలలోని జంతు శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో 2023 - 24 అకాడమిక్ ఇయర్‌కు సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభించింది. సర్టిఫికెట్ కోర్సుల ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ సర్టిఫికెట్లు కోర్సుల ద్వారా శాస్త్ర సాంకేతిక పట్ల అవగాహనను కలిగించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రవిశేకర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆర్థిక స్వావలంబనకూ ప్రయోజనకరమని చెప్పారు. సర్టిఫికెట్ కోర్స్ ఇన్ టూల్స్ అండ్ టెక్నిక్స్ ఇన్ బయాలజీ కోర్స్ కు డాక్టర్ వై. సావిత్రి కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారని, బి కీపింగ్ కోర్స్‌కు డాక్టర్ డి.వి. నాగేంద్ర కుమార్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారని తెలియజేశారు. సర్టిఫికెట్ కోర్సులను పూర్తి చేసుకోవటం ద్వారా విద్యార్థుల్లో స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందింప జేయడమేగాక కాకుండా వృత్తిలో నైపుణ్యతను వృద్ధి చేసుకోవటానికి ఇటువంటి కోర్స్ తోడ్పడతాయని కో-ఆర్డినేటర్ డాక్టర్ తెలియజేశారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ సర్టిఫికెట్ కోర్సులో వారి పేరును నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఎస్‌కె ఉమాదేవి పేర్కొన్నారు. మండలంలోని స్థానిక పాపసాహెబ్‌పేటలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాణించిన రంగం అంటూ ఏదీ లేదని, అందువల్ల ఆడపిల్లలకు చదువు ముఖ్యమని పేర్కొన్నారు. అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరంలోపు వివాహం చేయకూడదని వారు పేర్కొన్నారు, బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా రూ. లక్ష జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, అంగన్వాడీ టీచర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు


సమావేశంలో మాట్లాడుతున్న జెడి నాగేశ్వరరావు

చిరుధాన్యాలపై దృష్టి సారించాలి

- జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

రైతులు చిరుధాన్యాలపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని స్థానిక సమాఖ్య భవనంలో సంకల్ప సప్తా కార్యక్రమంలో కృషి మహోత్సవ్ కిసాన్ మేళా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వ్యవసాయ సాంకేతికత, చిరుధాన్యాల ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం ఉద్యాన శాఖ వారు ఎపిఎంఐపి డ్రిప్ స్ప్రింక్లర్ల గురించి క్లుప్తంగా తెలియజేశారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రామలక్ష్మి మాట్లాడుతూ పత్తి, వేరుశనగ, మినుము, వరి పంటలలో వచ్చే చీడపీడలు, వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను ప్రదర్శించారు, కార్యక్రమంలో ఆత్మా పీడీ విజయలక్ష్మి, ఆత్మ డిపిడి పద్మలత, ఉద్యాన అధికారి జ్యోతిర్మ యి, స్థానిక వ్యవసాయ అధికారి ఈశ్వర్ రెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శ్రీధర్, ఎంఇఒ వెంకట్రామిరెడ్డి, ఎపిఎం వేణుగోపాల్ రెడ్డి, పావని, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతు సోదరులు, మహిళా రైతులు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు

ర్యాగింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి- కడప అర్బన్

కోటి రెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో శుక్రవారం ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం బాషాతోపాటు ముఖ్య వక్తలుగా డిప్యూటీ చీఫ్ లీగల్ కౌన్సిల్ శాంతా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మనోహర్ హాజరయ్యారు. సలహాలను సూచనలను అందించారు. కళాశాలలో సీనియర్ విద్యార్థులు ఎవరైనా జూనియర్ విద్యార్థులను మాటలు, చేష్టల ద్వారా కానీ మరి ఇతర పద్ధతుల ద్వారా రాగింగ్ చేసినా వేరే విధంగా బాధించినా చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలియజేశారు. మహిళలు గృహహింసకు గురైనా, వరకట్న వేధింపులకు గురైనా చట్టపరంగా ఎలాంటి న్యాయం పొందవచ్చు, సరైన న్యాయం కోసం ఏ విధంగా న్యాయస్థానాలను సంప్రదించాలి అన్న అంశాల పై అవగాహన కల్పించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి దేవి, చరిత్ర అధ్యాపకులు నాగవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా

పివిఆర్ సేవలు ప్రశంసనీయం

- ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలో ప్రతి ఒక్కరికీ సుపరిచితులైన పోతుల వెంకట్రామిరెడ్డి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజద్ బాషా కొనియాడారు. 23 సంవత్సరాలుగా తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవకు ప్రతిరూపకంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. నగరంలోని పాత బస్టాండు వద్దనున్న పివిఆర్ ట్రావెల్స్ కార్యాలయంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బార్మీ అన్నప్రసాద వితరణలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. నగర ప్రజలకు విస్తృతంగా, నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి పివిఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిన సేవా కార్యక్రమాలకు చేయూతనిచ్చి పేద, అనాథ, నిరాశ్రయులకు, ఆపన్నులకు వస్త్రదానం, అన్నదానం వంటి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. బార్మీ అన్నదానమనేది ఓ పవిత్రమ్కైన కార్యక్రమమని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు లయన్ పోతుల వెంకట్రామి రెడ్డి, ఇంటాక్ కన్వీనర్ లయన్ మానస కె. చిన్నప రెడ్డి, ఉపాధ్యక్షులు వలికల గౌరి శంకర్, కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు, కోశాధికారి దేవతి రవీంద్రనాథ్, సభ్యులు సంజీవ రెడ్డి, వెంకట సుబ్బయ్య, గొబ్బూరి కోటేశ్వరరావు, పంతుల పవన్ కుమార్, గంగాధర్, ఎస్.ఎండి. సొహైల్ పాల్గొన్నారు.


పోలీసు సిబ్బంది నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎస్‌పి సిద్ధార్థ కౌశల్

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది మొత్తం 25 మంది బదిలీలు, వ్యక్తిగత, స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి ఎస్‌పికి స్వయంగా విన్నవించుకున్నారు. సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

కడప : కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో టైలరింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ కోర్సులలో ఈనెల 16 నుంచి 30 రోజులపాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తిగల నిరుద్యోగ మహిళలు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18-45 సంవత్సరాల వయసులోపు గల గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ మహిళలు పైన తెలిపిన కోర్సులలో ఉచిత శిక్షణ పొందేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9440905478, 9985606866లలో సంప్రదించాలన్నారు.

డివిజనల్ పిఆర్‌ఒగా కె.సునీల్ సాగర్



కడప : సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఎపిఆర్‌ఒగా విధులను నిర్వహిస్తున్న కె. సునీల్ సాగర్ డివిజనల్ పిఆర్‌ఒగా ఉద్యోగోన్నతి పొందారు. ఈ మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వారి నుంచి ఉత్తర్వులు అందాయి. శుక్రవారం డివిజనల్ పిఆర్‌ఒగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పి. వేణు గోపాల్‌రెడ్డి ఆయనకు జాయినింగ్ రిపోర్టును అందజేశారు. అనంతరం సునీల్ సాగర్ మాట్లాడుతూ ఉద్యోగోన్నతిపై ఇదే జిల్లాలో బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. పై అధికారుల ఆదేశాలను, సూచనలను పాటిస్తూ , కార్యాలయంలోని ఇతర ఉద్యోగుల అందరి సహకారంతో కర్తవ్య నిబద్ధతతో విధులను నిర్వరిస్తానన్నారు. ఈ సందర్భంగా ఎఇఐఇ శ్రీనివాసరావు, మస్తాన్ సాహెబ్, రవికుమార్, ఎవిఎస్ నాగయ్య, పబ్లిసిటీ అసిస్టెంట్ ముని ప్రసాద్, ఇతర సిబ్బంది అందరూ సునీల్ సాగర్‌కు తమ అభినందనలు తెలియజేశారు.

దెయ్యాల కొంప చిత్రం షూటింగ్ పూర్తి

- సినిమా డైరెక్టర్ హాబీబ్

ప్రజాశక్తి - కడప అర్బన్

తమ నూతన చిత్రం దెయ్యాల కొంప షూటింగ్ పూర్తయిందని డైరెక్టర్ హబీబ్ తెలిపారు. శుక్రవారం కడపలోని మూవీ టెక్ స్టూడియోలో ఆ చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ విశ్వనాథమ్మ మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై దయ్యాల కొంప చిత్రాన్ని నిర్మించామన్నారు. ఈ చిత్రానికి నిర్మాతగా శివ వ్యవహరించారన్నారు. సినిమాలో కథానాయకులుగా ప్రసాద్, శివ, అఫ్జల్ నటించారన్నారు. ప్రధాన తారాగణంగా హర్ష, జోయ, దేవి, పవన్, వెంకీ, ఇస్మాయిల్, ఆనంద్, సాయి, ఇర్ఫాన్ తదితర నటీనటులు నటించారన్నారు. కడప పట్టణంలోని రిమ్స్ పరిసరాల ప్రాంతాల్లో చిత్రీకరించామన్నారు. చిత్ర నిర్మాత శివ మాట్లాడుతూ హారర్ చిత్రంగా తక్కువ బడ్జెట్‌తో నిర్మించామన్నారు. దర్శకుడు హబీబ్ తన ప్రతిభతో ఆద్యంతం సస్పెన్స్‌తో చక్కగా తెరకెక్కించారన్నారు. కథానాయకుడు ప్రసాద్ మాట్లాడుతూ తనకు ఈ చిత్రంలో నటించేందుకు అవకాశం కల్పించిన దర్శకుడు హబీబ్, నిర్మాత శివకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు ప్రేక్షకులు ఈ చిత్రాన్ని తప్పక ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ హాబీబ్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్‌కుమార్

ఫీజు నియంత్రణ చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి- జమ్మలమడుగు

పట్టణంలోని కొన్ని ప్రయివేట్ పాఠశాలలు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, వెంటనే నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎన్‌జిఒ కార్యాలయంలో మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఎల్‌కెజి నుంచి పదో తరగతి వరకు ముందుగానే అడ్మిషన్లు చేర్చుకొని సంతలో కూరగాయలు కొన్నట్లుగా చేర్పించుకుని నెల, 2 నెలలకు కొంత మటుకు ఫీజు కట్టించుకొని దానికి తగ్గట్టుగానే విద్యార్థులకు బోధన చేస్తున్నారని చెప్పారు. తక్కువ ఫీజు కడితే సెక్షన్ల వారీగా విద్యను అందిస్తూ, అధిక ఫీజు కట్టిన వారిపైన ప్రత్యేక శ్రద్ధగా చూపిస్తున్నారని తెలిపారు. స్కూల్, వ్యాన్, యూనిఫామ్, బుక్స్ ఫీజులంటూ విద్యను వ్యాపారం చేస్తున్నారని వాపోయారు. ప్రవేట్ పాఠశాలల్లో 25 శాతం ఫీజు రాయితీ లేవని పేర్కొన్నారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శి రఘు రాముడు, హుస్సేన్ మియా, సహాయ కార్యదర్శి ఇర్ఫాన్, నరేంద్ర నాయకులు పాల్గొన్నారు.

1020 క్వింటాళ్ల శనగలు మంజూరు

ప్రజాశక్తి-ముద్దనూరు

రబీ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం మండలానికి 1020 క్వింటాళ్లు శనగలు మంజూరు చేసినట్లు శుక్రవారం వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 40 శాతం సబ్సిడీతో విత్తనాలు పంపిణీ చేయనున్నామని చెప్పారు. శనగ విత్తనాల కోసం ఆయా గ్రామాల్లోని ఆర్‌బికెల్లో రైతులు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఒక క్వింటా శనగలు పూర్తి ధర రూ 8,100 కాగా రూ. 3,240 రాయితీ పోను రైతు వాటా రూ. 4,860 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఖరీఫ్‌లో పంట నమోదు చేసుకున్న దీర్ఘకాలిక పంటలైన బత్తాయి, పత్తి, కంది, ఆముదం సాగు చేసి పంట నమోదైన సర్వే నంబర్లకు చెందిన రైతులకు ఉన్నతాధికారుల సూచనలు మేరకు శనగలు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రతి రైతుకు డి క్రిష్ యాప్ ద్వారా బయోమెట్రిక్ పద్ధతిలో శనగలు పంపిణీ చేస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. **ఎర్రగుంట్ల :** 2023 రబీ సీజన్‌కు సంబంధించి మండలానికి సబ్సిడీ శనగ విత్తనాలను 3450 క్వింటాళ్లు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీ పోను రైతు ఒక క్వింటాకి రూ. 4860 చెల్లించాలని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు తమ పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్, సెల్ నంబరు తీసుకుని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి నమోదు చేయించుకోవాలని తెలిపారు.

ఉపాధి ఎపిఒగా జగదీశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

మండల ఉపాధి పథకం ఎపిఒగాజగదీశ్వర్‌రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ప్రొద్దుటూరు మండల పరిధిలో పనిచేస్తున్న ఆయన ఇక్కడికి వచ్చారు. గతంలో పనిచేస్తున్న పద్మారాణి జమ్మలమడుగు మండల ఉపాధి ఎపిఒగాబదిలీపై వెళ్లారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఇసి, సిఒలు కూడా బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని బాలికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న పి.జె ప్రేమ కవిత ఉత్తమ్మ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని తెలిఆపరు. మనమందరం కలసికట్టుగా మనకున్న జ్ఞానాన్ని విద్యార్థులతో పంచుకున్నప్పుడు అందులో ఉన్న ఆనందానికి వెలకట్టలేమని ఆమె అన్నారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించేందుకు తగిన తర్ఫీదు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయురాలు విజయ, వ్యాయామ ఉపాధ్యాయురాలు రమాదేవి, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

లింగ వివక్షపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని కలమల్ల, కల్లమల్ల–2 సచివాలయం సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో లింగవివక్షపై చిలంకూరు పిహెచ్‌సి హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆడ మగ అనే లింగ వివక్ష తల్లిదండ్రులు వీడనాడాలని, అందరూ సమానమేనని తెలిపారు. లింగ నిర్ధారణ చేసుకొని అబార్షన్ చేయించు కోవడం చట్టరీత్యా నేరమని, అలాగే బాల్య వివాహాలు కూడా చేయరాదని పేర్కొన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల మాతృ మరణాలు, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముందని చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - చాపాడు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అల్లాడుపల్లె సచివాలయ పరిధిలోని విజయనగరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని, సాగు నీరు సకాలంలో అందేలా చూస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం నుంచి లబ్ది చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ నాగిరెడ్డి, ఎంపిపి టి లక్ష్మమయ్య, తహశీల్దార్ యామిని, ఇఒపిఆర్‌డి రాధాకృష్ణ వేణి, మండల స్థాయి అధికారులు, వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, గృహసారథుల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు వేమారెడ్డి, ఓబుళరెడ్డి, సర్పంచ్ శేఖర్ కుమార్ రెడ్డి, పివి రమణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వీరారెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో మార్పు రాబోతుంది : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

వచ్చే ఎన్నికల్లో ఇటు జమ్మలమడుగులోనూ అటు రాష్ట్రంలోనూ మార్పు రాబోతుందని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే దేవగుడి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో పాతబస్టాండ్‌లో 24వ రోజు రిలే దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాక్షస పాలన సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బాబుపై తప్పుడు కేసులు ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వారి నిర్ణయం తీసుకుంటారన్నారు. కొండాపురం మండలం తాళ్ల ప్రొద్దుటూరు, జమ్మలమడుగు టౌన్ నేతాజీ నగర్ యూత్ నాయకులు కూర్చున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దమ్మూరి రెడ్డి, పొన్నతోట బ్రదర్స్ శ్రీను, మల్లి, అంబిరెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాజేష్ కుమార్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, నాయకులు సంఘీభావం తెలిపారు.



రిలే దీక్షను విరమింపజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

- డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు గొప్ప వరం లాంటిదని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పాత కడప ప్రాంత సమీపంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో దేవుని కడప, గౌస్ నగర్, మసాపేట, పాత కడప ప్రాంతాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష 5వ క్యాంపు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఆలోచలతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని చెప్పారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మసీమ బాబు, సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ , జరుగు రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రమణా రెడ్డి, సహదేవ రెడ్డి, కార్పొరేటర్లు చెన్నయ్య, సుబ్బా రెడ్డి, సి. నాగమణి, మహమ్మద్ ఆరీఫ్, ఇన్‌ఛార్జులు త్యాగరాజు, జహీర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు, డాక్టర్స్ జిల్లా అధ్యక్షులు శివా నాయక్, వైద్యులు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **కలసపాడు :** మండలంలోని పుల్లారెడ్డిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్పెషలాఫీసర్ ఎం. మురళీధర్‌రెడ్డి, ఎంపీడీవో మహబూబ్‌బీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సగిలి సుదర్శన్, మాజీ ఎంపిపి సుధా రామకృష్ణారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ చిత్తా, రాజశేఖర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంబడి ఓబులమ్మ, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **బి. కోడూరు :** మండల పరిధిలోని రామసముద్రం గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సుమారు 265 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ భాస్కరరావు, డాక్టర్ వినీత్ కుమార్ రాజు, డాక్టర్ ఉదయ్ కిరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **చాపాడు :** గర్భిణులు, బాలింతల రక్తహీనత నివారణకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మడూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించారు. గర్భిణులకు సీమంతం సామగ్రి అందించారు. ఆరోగ్య సురక్ష ద్వారా అందుతున్న వైద్య సేవలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, ఎంపిపి టి లక్ష్మమయ్య, మండల ప్రత్యేక అధికారి సురేష్‌రెడ్డి, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, మండల వైద్యాధికారి రాజేష్ కుమార్,కావ్య మాధురి, కంటి వైద్యులు ఎస్.ఎస్ తేజ, అంగన్వాడీ సూపర్‌వైజర్ సుబరత్నమ్మ, ఎంఇఒ రవిశంకర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల:** మండల పరిధిలోని తిప్పలూరులో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరో గ్య సురక్ష కార్యక్రమాన్ని డిఎంహెచ్ఒ నాగరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకొని అవసరమైన మందు లను అందుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బ్రహ్మయ్య, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ రంతుల్లయ్య, మండల తహశీల్దార్ నాగేశ్వరరావు, వైద్యులు జ్యోత్స్న, పద్మావతి, సాయి చరిత, చంద్రశేఖర్, నాగార్జున, గ్రామ సర్పంచ్ పార్వతమ్మ, మాజీ ప్రభుత్వ వ్యవసాయ సలహా దారుడు అంబటి కృష్ణారెడ్డి, పోలీస్ , సచివాలయ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **చక్రాయపేట :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షను శుక్రవారం మహాదేవపల్లె సచివాలయంలో జడ్‌పిటిసి శివ ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనారో గ్యంతో ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధికారులు సురభి వైద్యబృందం పాల్గొన్నారు. వేంపల్లె : ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరంలాంటిదని వైసిపి మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇడుపులపాయలో ఎంపిడిఒ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మిగాయిత్రీ, యువనేత కావలి క్రిష్ణతేజ, సర్పంచ్ నాగమ్మ, ఉప సర్పంచ్ కోలా శ్రీరాములు, గోపి, శ్రావణ్, డిప్యూటీ తహశీల్దార్ శివ లక్ష్మీ, డాక్టర్ స్వాతిసాయి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఎఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



ఆరోగ్య పరీక్షలను పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

త్వరలో రోడ్డు విస్తరణ పనులు : 'రాచమల్లు'

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

మైదుకూరు రోడ్డు నుంచి యర్రగుంట్లకు వెళ్లే రోడ్డులోని వాసవిసర్కిల్ వరకు త్వరలో రోడ్డు విస్తరణ పనులు చేపడుతామని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి తెలిపారు. ఆర్అండ్ బి, మున్సిపాల్టీ, విద్యుత్, పంచాయతీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం రోడ్డు విస్తరణ పనులపై పరిశీలించి చర్చించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ రోడ్డులో ట్రాఫిక్ ఎక్కువగా ఉందన్నారు. ఇటీవలి కాలంలో ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయన్నారు. రోడ్డు విస్తరణ కోరుతూ రోజూ తనకు ఫోన్లు వస్తున్నాయన్నారు. ప్రజలు, ప్రయాణికులు, వ్యాపారుల ప్రయోజనార్థం ఈ రోడ్డును విస్తరించాల్సిన అవసరం చాలా ఉందన్నారు. హనుమాన్ జంక్షన్ నుంచి వాసవి సర్కిల్ వరకు 2 కిలోమీటర్ల పొడవు ఉందని ప్రభుత్వానికి సంబంధించి 100 అడుగుల వెడల్పు ఉందన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు 30 అడుగుల వెడల్పు మాత్రమే ఉందన్నారు. వెడల్పు 60 అడుగులు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రోడ్డులో 16 ట్రాన్స్‌ఫార్మర్లు 173 కరెంటు పోళ్లు ఉన్నాయన్నారు. వీటిని పక్కకు జరిపేందుకు రూ.కోటి ఖర్చు అవుతుందన్నారు. రోడ్డు నిర్మాణానికి రూ.4.80 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఈ రోడ్డు 600 మీటర్ల వరకు మున్సిపల్ పరిధిలో ఉందన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో ఆర్అండ్‌బి, మున్సిపాల్టీ, విద్యుత్, పంచాయతీ శాఖలు తమ వంతు సహకారం అందిచాల్సి ఉందన్నారు. నాలుగు శాఖలతో పాటు అవసరమైతే లభ్యతను బట్టి ఎంపి నిధులు కూడా ఉపయోగిస్తామని చెప్పారు.



అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి

పేదరిక నిర్మూలనకు కృషి : ఎపిఎం



విరమణ పొందిన చిన్నక్కను సన్మానిస్తున్న ఎపిఎం, వెలుగు సిబ్బంది

ప్రజాశక్తి- చక్రాయపేట

స్వయం సహాయ సంఘాలు పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని, డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలతో జీవనోపాధులు ఏర్పాటు చేసుకుని స్థిర ఆదాయం పొందేందుకు కృషి చేయాలని ఎపిఎం ఆంజ నేయులు పేర్కొన్నారు. ఆంజనేయపురం మహిళా సమాఖ్య కార్యాలయంలో వార్షిక మహాసభ కార్యక్రమాన్ని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చిన్నక్క అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిఆర్‌డిఎ ఎపిం హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్ఆర్ ఆసరా, చేయూత, సున్నావడ్డీ, జగనన్న పాలవెల్లువ, పేదలందరికీ ఇల్లు, జగనన్న తోడు తదితర పథకాలను సద్వినియోగం చేసుకుని ఆదాయ వనరులను పెంచుకోవాలని సూచించారు. మహిళా రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలతోపంటల సాగు చేసి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సంపాదించాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో గర్భిణులు, చిన్నపిల్లలలో రక్తహీనతతో బాధ పడుతున్న వారిని గుర్తించి వారికి పౌష్టికాహార, కిచెన్ గార్డెన్ ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు, మూఢ నమ్మకాలు నిర్మూలన డ్వాక్రా సభ్యులు కృషి చేయా లన్నారు. మండల మహిళా సమాఖ్యకు ఉత్తమ సేవలు అందించి విరమణ పొందిన మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చిన్నక్కను, కార్యదర్శి నారాయణమ్మను దుశ్శాలువా, మెమొంటోలతో సత్క రించారు . అనంతరం నూతన మహిళా సమాఖ్యను ఎన్నుకున్నారు. అధ్యక్షురాలు టి. నాగమునమ్మ, కార్యదర్శి ఎం లక్ష్మీదేవి, కోశాధికారి వై.విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఎ.నిర్మల, సంయుక్త కార్యదర్శి ఎల్.రామానుజులమ్మ ఏకగ్రీవంగా మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ కో– ఆర్డినేటర్లు రాజన్న, సుహాసిని, నాగేశ్వరరావు, శివరాం ప్రసాద్, మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు, గ్రామ సమాఖ్య అధ్య క్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



రైతుకు జలకళ ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చాపాడు

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మైదుకూరు ఎంఎడిఒ కార్యాలయ ఆవరణలో వైఎస్ఆర్ జలకళ పథకం ద్వారా 18 మంది లబ్ధిదారులకు ఉచితంగా మోటర్లు, పంపుసెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన రైతులను గుర్తించి ఉచితంగా బోరు బావులను తవ్వించి, మోటర్లు పంపుసెట్లు అందిస్తుందన్నారు. వ్యవసాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతులు పండిం చిన పంటకు గిట్టుబాటు ధరలు, ఆర్‌బికెలలో అందుబాటులో ఎరువులు, విత్త నాలు ఉంచి సకా లంలో అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధి పీడీ యదుభూష ణ్‌రెడ్డి, ఎంపిడిఒ రమణారెడ్డి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, వైస్ఎంపిపి రఘురామిరెడ్డి, ఖాజీపేట, దువ్వూరు ఎంపిపిలు అబుబకార్ సిద్ధిఖ్, జయ చంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమ న్నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

చట్ట పరిధిలోనే పనిచేశా

- కొత్తపల్లి పంచాయతీ సెక్రటరీ గురుమోహన్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పంచాయతీ సెక్రటరీగా తన విధులను చట్ట పరిధిలోనే నిర్వర్తిస్తూ వస్తున్నానని గురుమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో సర్వసభ్య సమావేశం నిర్వహించిన 90 రోజుల తర్వాత రెండవ సర్వసభ్య సమావేశం ఉంటుందని చెప్పారు. అందులో భాగంగా ఈనెల 10న సమావేశాన్ని మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు ఏర్పాటు చేశామన్నారు. కానీ పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తాను నోట్ పంపుతూ తాను తెలిపిన అంశాలను మాత్రమే రూపొందించి ఈనెల 23న సమావేశం నిర్వహించాలని పేర్కొనడం ఎంతవరకు సమంజసమన్నారు. తాను ఒక ఉద్యోగిగా మెజార్టీ సభ్యుల ఆమోదంతో పాటు ఎమ్మెల్యే ఇచ్చిన లేఖతో సమావేశాన్ని ఈనెల 10న ఏర్పాటు చేయనున్నానని చెప్పారు. సర్పంచ్‌గా తాను చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నప్పటికీ ఎమ్మెల్యే సూచనలు, మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు పంచాయతీ సెక్రటరీగా సమావేశం నిర్వహించే బాధ్యత తనపై ఉందన్నారు. తాను ఎప్పటికీ ప్రజల సమస్యలను గుర్తించిన ప్రజాప్రతినిధుల ఆమోదం మేరకే పరిష్కరిస్తానని తెలిపారు.



జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన బీరం పాఠశాల విద్యార్థులు

జిల్లా స్థాయి పోటీలకు 'బీరం' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -ఖాజీపేట

ఎస్‌జిఎఫ్ఐ నిర్వహించిన నియోజకవర్గస్థాయి వివిధ రకాల క్రీడలలో బీరం విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. అండర్ –14 బాలుర , బాలికల విభాగంలో బ్యాడ్మింటన్, అండర్ –17 బాలుర, బాలికల విభాగంలో ఖోఖో క్రీడలలో బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనపరిచి సుమారు 60 మంది విద్యార్థులు నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ వరుస విజయాలను పురస్కరించుకొని స్కూల్ అధినేత బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ శ్రీమతి సరస్వ తమ్మ మాట్లాడుతూ ఆటలు ఆడాలంటే చాలా ఏకాగ్రత, సమయస్ఫూర్తి, మానసిక ప్రశాంతత ఉండాలని వారు తెలియజేశారు. విద్యార్థులు సాధిస్తున్నటువంటి వరుస విజయాలకు వారిని మెచ్చుకొని బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్వేతా, కళాశాల ప్రిన్సిపల్ హేంచందర్ పాల్గొని విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.

స్వచ్ఛ ఎర్రగుంట్లగా తీర్చిదిద్దుదాం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల నగర పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులచే మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ శుక్రవారం స్వచ్ఛతపై ప్రతిజ్ఞను చేయించారు. ఎర్రగుంట్ల పట్టణాన్ని స్వచ్ఛ ఎర్రగుంట్లగా తీర్చిదిద్దడానికి తమ వంతు కర్తవ్యాన్ని కచ్చితంగా పాటిస్తామని, ప్రతి ఇంటి నుండి వచ్చే చెత్తను సేకరిస్తామని, ఇంటి పరిసర ప్రాంతాలను వీధులను పరిశుభ్రంగా ఉంచుతామని తమ విధులను సేవా దృక్పథంతో నిర్వర్తిస్తామని కార్మికులుచే ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులతో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధు కుమార్, మేస్త్రీలు మాన్యుల్ల, రాజశేఖర్, సచివాలయా కార్యదర్శులు పాల్గొన్నారు.

పంచాయతీలో ఎమ్మెల్యే జోక్యం అనవసరం

- కొత్తపల్లి సర్పంచ్ శివచంద్రారెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక కొత్తపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి జోక్యం చేసుకుంటూ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని అధిష్టానానికి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు కొత్తపల్లి సర్పంచ్ శివచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ 20 వార్డుల్లో 17 వార్డుల్లో తానే గెలిచానన్నారు. అజెండాలో తన సంతకం లేకుండా సభ్యులకు పంపుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే అన్ని పంచాయతీల్లో ఇలాగే వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలల నుండి ఎం బుక్ ఇవ్వకుండా వేధిస్తున్నారని చెప్పారు. ప్రకాష్ నగర్‌లో అన్ని రోడ్డు, కాలువలు పగలగొట్టారన్నారని, వైఎస్ కుటుంబాన్ని అడ్డు పెట్టుకొని ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి ఈ విషయం తీసుకెళ్తామన్నారు. సెక్రటరీపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు.



మాట్లాడుతున్న కొత్తపల్లి సర్పంచ్ శివచంద్రారెడ్డి

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: KADAPA

I.P.No. 53/2023

Koneru Siva Krishna. **...Petitioner**

Vs

1) Sundari Penchala Kumari, W/o.Late Sundari Sudhakar, R/a. Mochampeta, Kadapa City, Kadapa District. 2) Sannapureddy Mohan Reddy, S/o. S. Rama Krishna, R/a. Near Amzad Basha (M.L.A) Office Line, Pickles Street, Kadapa City, Kadapa District. 3) Nimmakayala Venkata Siva Reddy, W/o. N. Madhavi Latha, R/a. Near I.T.I Circle, VK Honda Showroom (Opp), Kadapa City, Kadapa District. 4) Arikatti Surya Prakash, S/o.A. Balaiah, R/a. Near Chinnachowk (Post office), Ram Nagar, Kadapa City, Kadapa District. 5) Avula Gangaiah, S/o.A. Musalaiah, R/a. Sidhout (M), Takkoli (V), Kadapa District. 6) B.Narasimhia, S/o.B. Papaiah, R/a. Blind School Opp Road, Sankarapuram, Kadapa City, Kadapa District. 7) Mopuri Sudhakar Reddy, S/o.M. Rama Krishna Reddy, R/a. Patha Kadapa, Near State Bank Of India (Patha Kadapa Branch), Kadapa District. 8) Mummadi Muralidhar, S/o.M. Venkataiah, R/a. D.No. 36/163-5 (Ashok Nagar) , Chinnachowk , Kadapa City, Kadapa District. 9) Lomada Subbi Reddy, S/o.Nagi Reddy, aged 60 years, Hindu, R/a. Near Garden Lodge, Opp: Vishnu Priya Hotel, R.s Road, Kadapa City, Kadapa District. 10) Pappisetty Venkata Krishna, S/o.P. Venkata Ramaiah, aged 58 years, Hindu, R/a. D.No. 3/1735, Rajareddy veedi, Kadapa City, Kadapa District. 11) Rentala Sreenivasulu, S/o.R. Raja Gopal, R/a. Near Khaleel Basha Hospital, Oppt House, Kadapa City, Kadapa District. 12) S. Ankireddy, S/o.S. Bala Ankireddy, R/a. Moilla Cheruvu (V), Verapunayunipalle (M), Kadapa District. 13) G.Sreenivasulu @ Kondaya palle Sreenu, S/o. G. Ramaiah, R/a. Kondaya palle, Chonna Chowk, Kadapa City ,Kadapa District. 14) L. Badrinath, S/o.L. Raja Setty, R/a. D.No. 171, Mandi Bazar, Kadapa City ,Kadapa District. 15) A. Narasimha Reddy, S/o.A. Narasimha Reddy, R/a. Nagaiah palle (V), Pendlimarri (M), Kadapa District. 16) R. Gopal Reddy, S/o.R. Gopi Reddy, R/a. Flot No. 502, Shanthi Apartment, Muthunjaya Kunta, Opp to Sivalayam , Kadapa City, Kadapa District. 17) C. Venkatesh, S/o.C.Dasaiah, R/a. Maratti Veedi, Mochampet, (Builtup Road), , Kadapa City, Kadapa District. 18) A. Prathap Reddy, S/o.A. Konda Reddy, R/a. Venkata Gari Palle (V), C.K. Dinne (M), Kadapa District. 19) K. Viswanath Reddy, S/o.K. Cheppal Reddy, R/a. Namaste Board, Sankarapuram, Kadapa City, Kadapa District. 20) P. Mallikarjuna Reddy, S/o.P. Subbareddy, R/a. I.T.I. Circle, Balaji Nagar, Near Register Office Back side, Kadapa City, Kadapa Distric. 21) P. Narasimha Ravi, S/o. P. Subba Narasaiah, Near Swetha Hospital Line, Sankarapuram, Kadapa City, Kadapa District. 22) A. Rajasekhar, S/o. A. Reddeiah, R/a. D.No.9/247, Nibikota, Ravindra Nagar, Kadapa City, Kadapa District. 23) P. Subbarayudu , S/o. P. Chinna Ramudu, R/a. Palempalle, Near Saipeta, Kadapa City, Kadapa District. 24) C. Madhu Sudhan, S/o. C. Venkata Subbaiah, R/a. Venkatagari palli Village, C.K. Dinne Mandalam, Kadapa District. 25) J. Rama Krishna Reddy, S/o. J. Venkata Subba Reddy, R/a. Near Gurukul Vidya Peeth School Road, Near J.D.R. Motors, Kadapa City, Kadapa District. 26) V. Venkata Rajasekhar, S/o. Father's name not known, R/a. Near I.T.I. Road, Kagithalapenta, A.P.G.B. Bank, Kadapa City, Kadapa District. 27) K. Chandra Mouli, S/o. K. Chennarayudu, R/a. Jadala Maremma Street, Chinna Chowk, Kadapa City. Kadapa District. 28) S. Masthanvalli Baba, S/o. S.Abdul Khader, R/a. D.No.70/221, Dasthagiri Peta Street, Alankhanpalli Village, Kadapa District. 29) Sure Venu Gopal, W/o. S. Nagamani, R/a. Near Devuni Kadapa By-Pass Road, Kadapa City. 30) C. Raja Reddy, S/o. C. Venkata Subba Reddy, R/a. Near Madhavaram-1 By Pass Road, Sidhour(M), Kadapa District. 31) Syed Khader Basha, S/o. S. Abdul Saleem, R/a. Near Old Vegetable Market, Kadapa City. 32) G. Baba Fakruddin, S/o. G. Babaiah, R/a. Alankhanpalli Main Road, Near Auto Stand, Alankhanpalli Village, Kadapa City, Kadapa District. 33) B. Sreenivasulu Reddy , Proprietor Shiram Raghavendra Chits Pvt. Ltd, R/a. D.No.19/92, Near Gokul Lodge Road, Mayurabakery Upstair, Kadapa City. 34) K. Subbarayudu @ Lambu, Husband of K. Padmavathi, R/a. Nakash Street, Kadapa City, Kadapa District. 35) N. Sreenivasulu, Proprietor of L.S Traders, R/a. Shop No.G-148, Sidheswar Market Yard, Solapur, Maharastra, State. 36) Bharath Sakharam Gore, Proprietor of Onion Merchants and Order Suppliers, R/a. ShopNo.31, Mahathma Phule Market Yard, Chakan, Pune District, Maharastra, State. 37) Atul Ashok Agashe, Proprietor of Onion Merchant and Order Suppliers, R/a. Shop No.83 (APMC Yard) Nepti Ahammad Nagar, Maharastra, State. 38) G. Mahammad Valli, Proprietor of Mohammad Valli Traders, R/a. Shop No.79, APMC Yard, Nepti, Ahammad Nagar, Maharastra, State. 39) Ram Hari, Proprietor, Ram Hari Traders Onion and Commission Agent and Order Suppliers, R/a. Chathrapati Shivaji Market Yard, Beed Road, Jamkhed District, Ahamed Nagar , Maharastra, State. 40) Dinesh, Proprietor of Dinesh Traders Onion Order Suppliers, R/a. Shop No. L 1/7, Sidheswar Market Yard, Solapur, Maharastra, State. 41) Danesh, Proprietor of Sandhes Onions Pvt. L.t.d, Onion and Potato Suppliers and Commission Agent, R/a. Onion Market yard (Jumar) Tal- Pune District, Maharastra, State. 42) Anil, Proprietor of Shiva Teja Trading Company, R/a. APMC Market (Alephata) Teli Jumar District, Pune, Maharastra, State. 43) Ganesh, Proprietor of Ganesh Shankar Gaykar, Onion Order Suppliers, R/a. A/PF OTUR Tact, Jumar District, Pune, Maharastra, State. 44) Pradeep, Proprietor of Shantharam Marade, Onion Order Suppliers, R/a. A/PF OTUR Tact, Jumar District, Pune, Maharastra, State. 45) Sumith, Proprietor of Shradda Traders, Onion Order Suppliers, R/a. Market Yard, Jumar District, Pune, Maharastra, State. 46) Dade Saheb, Proprietor of Jivandas Trading Company, Onion and Commission Agent and order suppliers, R/a. Shop No. APMC, Market Yard, Kada, Asthi Tq, Ahmed Nagar District, Maharastra, State. 47) Babulu Setty, Alankar Trading Company, Onion Order Supplier and Commission Agent, R/a. Shop No. 2, APMC, Market Yard, Kada, Asthi Tq, Ahmed Nagar District, Maharastra, State. 48) S. Khaja Hussain, Proprietor of Onion, Potato, Garlic and Commission Agent, R/a. Kadapa Road, Essar Petrol Pump Opposite, Nandyala Town, Nandyala District. 49) Ravi, Proprietor of Samarth Trading Company, Onion Merchant and order suppliers, R/a. Shop No.33, Market Yard, Ghadegaon, Ahemad Nagar District, Maharastra. 50) Vishal, Proprietor of Rajendra T. Chajed, Onion Merchant and Order Suppliers, R/a. Newasa Road, Tulti Shrirampur, Ahammad Nagar District, Maharastra, State. 51) Shafi Mohammad, Proprietor of Shafi Haji Mohammad Momin, Onion, Potato and Garlic Merchant, R/a. Al Post, Otur Market Yard, Shop No.3, Jumar Taluk, Pune, Maharastra, State. 52) Kanta Suresh Babu, S/o. K. Subbarayudu, R/a. Ram Nagar, Chinna Chowk, Kadapa City, Kadapa District. 53) Anika Chakravarthi, S/o. A. Krishna Murthy, R/a. Near Apsara Hall, Kadapa City, Kadapa District. 54) Kanta Mahesh, S/o. K. Krishnaiah, R/a. Near Anjaneya Swamy Temple, Chinna Chowk, Kadapa City, Kadapa District. 55) Kanta Chenna Kesava Siva Kumar, S/o. K. Chennarayudu, R/a. Ram Nagar, Chinna Chokw, Kadap City, Kadapa District. 56) Kanta Suri Babu, S/o. Kanta Anka Subbaiah, R/a. Ram Nagar, Chinna Chowk, Kadap City, Kadapa District. 57) Kiran , Proprietor of Arya Traders, R/a. Ahammad Nagar, Arhata Market, Maharastra. 58) Sk. Ameeru Basha, S/o. Mahammad Ali, R/a. Mandi Bazar, Kadapa City, Kadapa District.

...Respondents

NOTICE

పటిషనరు పై కోర్టులో I.P. Petition వేసినందున ఎవరికైనా ఆక్షేపణయున్న ఎడల 9.10.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//By Court Order//

S.MASTAN VALLI, M.Com., L.L.B.,
Advocate, KADAPA. Cell: 9440429779.